సీఎం జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి




సంక్షేమ బావుటా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, హాజరైన ప్రజాప్రతినిధులు, మహిళలు

- మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మళ్లీ రావాలి
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: సంక్షేమం, అభివృద్ధి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి₹ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పాల్గొని వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఖర్చు చేసిన వివరాలు తెలిపే బోర్డులను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ముందుగా ఆమందూరులో జెండా ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట ఇస్తే ఎంతకష్టమైనా నెరవేర్చే ముఖ్యమంత్రి కావాలా, అబద్ధాల చంద్రబాబు కావాలా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఏమీ చేయలేదన్నారు. జగనన్న రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి ఖర్చుచేసిన వివరాలు తెలిపే బోర్డులను తాము ఏర్పాటు చేశామని, ఇలా ఏర్పాటు చేసే దమ్ము టీడీపీకి ఉందా అన్నారు. గత ప్రభుత్వంలో స్టేజీపై 4 కుర్చీల్లో ఒకే కులానికి చెందిన నలుగురు కూర్చొన్నారని, ప్రస్తుతం అన్ని కులాల నాయకులు ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏర్పేడు మండలంలో వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు రూ.409.842 కోట్లు ఖర్చు చేశామన్నారు. తొట్టంబేడు మండలంలో సొంత నిధులతో రూ.15 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 12 వేల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. వికృతమాలకు టీసీఎల్ కంపెనీని తీసుకుని వచ్చామన్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో 115 ఆలయాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు టీటీడీ నుంచి తెచ్చామన్నారు. కరోనా సమయంలో రూ.5.50 కోట్లు సొంత సొమ్ముతో సేవా కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 35 ఏళ్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉండి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. బొజ్జల సుధీర్‌రెడ్డి కరోనా సమయంలో నియోజక వర్గంలో కనిపించలేదన్నారు.

రేణిగుంటకు 23 కంపెనీలు

ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ రేణిగుంటకు 23 కంపెనీలో వస్తున్నాయని చెప్పారు. ఏర్పేడు మండలంలో ఐఐటీ, ఐసర్‌తో పాటు వివిధ కంపెనీలు ఉన్నాయన్నారు. బీసీలకు సుముచిత స్థానం కల్పిస్తున్నట్లు వివరించారు. టీడీపీలో పదేళ్లుగా కష్టించినా బీసీలకు న్యాయం జరగలేదన్నారు. తాను ఎమ్మెల్సీగా అవుతానని కలలో కూడా ఊహించలేదన్నారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, ఎంపీపీ గీత, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల రమణయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు పవన్‌కుమార్, లోకనాథరెడ్డి, రామయ్య ఆచారి, మునిరత్నంరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేత బియ్యపు పవిత్రారెడ్డి

జగనన్నే మళ్లీ రావాలి

రేణిగుంట: పేదల సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. రేణిగుంట మండలం అత్తూరులో గురువారం సాయంత్రం ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి₹ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత ర్యాలీగా చేరుకుని గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పాలనలో జీఎస్‌డీపీ వృద్ధిరేటు విషయంలో రాష్ట్రం దేశంలో 22వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం జగనన్న పాలనలో మొదటిస్థానంలో ఉందన్నారు. గత పాలనలో 34,18 ప్రభుత్వ ఉద్యోగాలిస్తే జగనన్న పాలనలో 2,13,662 పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక జగనన్న ప్రభుత్వంలో రూ.11,700 కోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, సర్పంచ్ ప్రసాద్, జువ్వల దయాకర్‌రెడ్డి, హరియాదవ్, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వరరెడ్డి, సునీల్‌యాదవ్, వెంకటరామిరెడ్డి, జానకిరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్వాలిటీ సర్కిల్ విభాగంలో అమరరాజకు అవార్డులు

రేణిగుంట: అంతర్జాతీయ స్థాయిలో చైనా దేశం బీజింగ్‌లో వర్చువల్‌గా జరిగిన 48వ అంతర్జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ పోటీల్లో అమరరాజ బ్యాటరీస్ సంస్థ నుంచి పాల్గొన్న 10 టీములకు 9 బంగారు, 1 వెండి అవార్డులు లభించినట్లు సంస్థ ఈడీ గౌరినేని హర్షవర్ధన్ తెలిపారు. 14 దేశాల నుంచి 857 టీములతో 5 వేల మంది సభ్యులు పాల్గొన్న ఈ పోటీల్లో రేణిగుంట మండలం కరకంబాడి అమరరాజ బ్యాటరీస్ సంస్థ నుంచి 10 టీములు పాల్గొన్నట్లు చెప్పారు. లెడ్ యాసిడ్ బ్యాటరీ తయారీ, పవర్ కన్వర్షన్ ఉత్పత్తులు, ఇంజినీరింగ్, ప్లాస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇండస్ట్రియల్ సర్వీస్ తదితర విభాగాల్లో పోటీ పడి తొమ్మిది బంగారు, ఒక వెండి బహుమతిని సొంతం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి అవార్డులు అంతర్జాతీయ స్థాయిలో తాము మరిన్ని అద్భుతాలు నమోదు చేసేందుకు, మహోన్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారిని సంస్థ ఎండీ గల్లా జగదేవ్, ఈడీ హర్షవర్ధన్ గౌరినేని, చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ నరసింహులునాయుడు అభినందించారు.



అవార్డులు సొంతం చేసుకున్న అమరరాజ బ్యాటరీస్ సంస్థ ప్రతినిధులు

అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం 21వ వార్డు పరిధిలో ఎన్టీఆర్ నగర్, మంచినీళ్లగుంట, ఇందిరానగర్, జయరామరావువీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసి అధికాంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల రూపంలో ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్‌రావు పవార్, ముక్కంటి ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, లోకేష్‌యాదవ్, పగడాల రాజు, ముత్యాల పార్థసారథి, వైఎస్సార్ సీపీ నాయకులు శివకుమార్‌యాదవ్, బాల, బాషా, యోగి, సుమతి, ఫయాజ్, హరికుమార్, ఖాదర్‌బాషా, హుమయూన్, గణేష్, సురేంద్రయాదవ్, బాలు, సాయికుమార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

శ్రీకాళహస్తి: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం ఎమ్మార్పీస్ నాయకులు విశ్వరూప మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, ఇర్ల రాజా, గాదిపాకుల మధు, చంద్ర, మన్నేపల్లి ఈశ్వర్, యతీష్, బాలరాజు, ఏటీఎం, శీను, బాలాజీ, తేజ ఉదయ తదితరులు పాల్గొన్నారు.

లింగ సమానత్వంపై అవగాహన

శ్రీకాళహస్తి: పట్టణంలోని పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మావతి మహిళా యూనివర్సిటీ ఉమెన్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ పి.నీరజ హాజరై మాట్లాడారు. మహిళ సాధికారతలో భాగంగా పురుషులు మహిళల అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మురళి, అధ్యాపకులు బాపనయ్య, తులసి, సునీత, సుభాషిణి, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): బియ్యపు మధుసూదన్ రెడ్డి మాత్రం మాట ఇస్తే తప్పరని, ఆయన చేసిన సేవలతో ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని కొణతనేరి హరిజనవాడ గ్రామస్తులు తెలిపారు. కొనతనేరి హరిజనవాడలో 30 ఏళ్లగా విద్యుత్ సమస్యను ఎవరూ పరిష్కరించలేదన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరామని చెప్పారు. స్పందించిన ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి గ్రామానికి 24 గంటలు కరెంట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారని చెప్పారు. దీంతో విద్యుత్ అధికారులు గ్రామానికి 24 గంటలు కరెంట్ సరఫరాకు చర్యలు తీసుకున్నారని చెప్పారు.

ఏలుమలైకు పరామర్శ

నాగలాపురం: మండలంలోని వేంబాక్కం గ్రామానికి చెందిన మండల ట్రేడ్ యూనియన్ చైర్మన్ ఏలుమలైని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరామర్శించారు. ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఏలుమలైకు బలమైన గాయాలు కావడంతో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసి ఎమ్మెల్యే ఆదిమూలం గురువారం ఏలుమలై ఇంటికి వెళ్లి పరామర్శించారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఎనర్జీ అసిస్టెంట్ల వినతి

నారాయణవనం: విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం గ్రామ, వార్డు ఎనర్జీ అసిస్టెంట్ల యూనియన్ 381/22 నాయకులు తిరుపతిలోని ఆయన నివాసంలో కలిశారు. ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పించాలని మంత్రి పెద్దిరెడ్డిని కలిసి విన్నవించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ తెలిపారు. రెండు నెలల క్రితం ఎనర్జీ అసిస్టెంట్ల రెగ్యులరైజేషన్, పదోన్నతులపై వినతి పత్రం అందజేశామని అన్నారు. సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ సంజీవకుమార్, కోశాధికారి గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పవన్ కల్యాణ్, వైస్ ప్రెసిడెంట్ కాంతారావు పాల్గొన్నారు.



మంత్రి కి సమస్యలు చెబుతున్న ఎనర్జీ అసిస్టెంట్లు

రామకృష్ణారెడ్డి మృతి బాధాకరం

వరదయ్యపాళెం: మండలంలోని మత్తేరిమిట్టకు చెందిన రామకృష్ణారెడ్డి మరణం బాధాకరమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. అనారోగ్యంతో రామకృష్ణారెడ్డి మృతి చెందగా, విషయం తెలిసి ఎమ్మెల్యే ఆదిమూలం గురువారం మత్తేరిమిట్ట గ్రామానికి వెళ్లారు. రామకృష్ణారెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, సురుటుపల్లి ట్రస్టు బోర్డు మెంబర్ ఉమాపతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, పార్టీ నాయకులు ఉన్నారు.



రామకృష్ణారెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తిస్తాం

శ్రీకాళహస్తి: సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తించి, ఓటు హక్కును సజావుగా వినియోగించుకునేందుకు సహకరిస్తానని ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటి సమావేశం నిర్వహించామన్నారు. ఏఏ పోలింగ్‌బూత్‌లలో సమస్యలు వచ్చాయో క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మల్లికార్జున, విక్రమ్, అజయ్‌కుమార్, శ్రీహరి, ఎక్సైజ్ ఎస్ఐ మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ

అఖండ శివనామ స్మరణకు అవకాశమివ్వండి

శ్రీకాళహస్తి: టీటీడీ తరహాలో ముక్కంటి చెంత అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు స్థానిక జానపద, భజన బృందాలకు అవకాశం కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి డిమాండ్ చేశారు. పట్టణంలోని శివసదన్‌లో జానపద గురువులు, భజన బృంద నాయకుల జిల్లాస్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సనాతన సమ ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద, భజన బృంద కళాకారులు క్షేత్రస్థాయిలో చాటిచెబుతున్నారన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో సుమారు 2 వేలకు పైగా జానపద, భజన బృందాలు ఉన్నాయన్నారు. టీటీడీ తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కళాకారులకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు దక్కడంలేదని వాపోయారు. పల్లెల్లో ప్రాచీన కళలు అంతరించిపోయే ప్రమాదం కూడా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ తరహాలో శ్రీకాళహస్తీశ్వరాయలయంలో కూడా జానపద, భజన బృందాలకు ఏడాది పొడువునా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెడి వేణు, సంక్రాంతి వెంకటయ్య, శ్రీనివాస్, మునస్వామి, జగదీశ్వరయ్య, సుధాకర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయశంకరస్వామి

పేదలకు మెరుగైన వైద్య సేవలు

ఏర్పేడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య అన్నారు. గురువారం మండలంలోని మేర్లపాకలో జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమం జరిగింది. మండలంలో సెప్టెంబరు 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి, గురువారంతో ముగించారు. ఈ సందర్భంగా 348 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందుల కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధరం, ఎంపీడీఓ గిడ్డయ్య, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాళంగి కుడికాలువలో వ్యర్థాల తొలగింపు



కాలువలోని చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని మెయిన్‌రోడ్డుకు పక్కనే ఉన్న కాళంగి కుడి కాలువలోని వ్యర్థాలను తొలగించాలని ఎంపీడీఓ నరసింహరావు గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ, ఉప సర్పంచ్ మునిరాజాను ఆదేశించారు. దీంతో వారు జేసీబీ, ట్రాక్టర్లతో వ్యర్థాలను తొలగించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు బీఎన్‌కండ్రిగలో జగనన్నకు చెబుదాం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ నరసింహరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలు అధికారులకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సేవలు



ఏర్పేడు ఎస్పీడీసీఎల్ ఉప కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీజీఎం గురవయ్య

ఏర్పేడు: విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరాయంగా సేవలు అందించాలని ఎస్పీ డీసీఎల్ తిరుపతి సీజీఎం కే.గురవయ్య అన్నారు. గురువారం ఏర్పేడు, బండారుపల్లె ఎస్పీడీసీఎల్ ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా ఏర్పేడు ఉప కేంద్రం ఆవరణలో మొక్క నాటారు. రికార్డులు, పరిసరాలు పరిశీలించారు. విద్యుత్ సిబ్బంది సేవలను వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం ప్రమాదాలు జరగకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈలు వాసురెడ్డి, నాగేశ్వరరావు, ఏఈ వాసుదేవయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు బాధాకరం

కేవీబీ పురం: ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ ఐసీడీఎస్, అంగన్‌వాడీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నామని పిచ్చాటూరు సీడీపీఓ శ్రీదేవి తెలిపారు. గురువారం ఆమె మండలంలోని కేవీబీ పురం, పెరిందేశం, మట్టం, పోలినాయుడు కండ్రిగ తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.

న్యాయం అందరికీ సమానం

శ్రీకాళహస్తి: న్యాయం ప్రతి ఒక్కరికి సమానమని శ్రీకాళహస్తి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీనివాసులు నాయక్ అన్నారు. జాతీయన్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలో ఉపకారాగారంలో ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, జైల్ సూపరింటెండెంట్, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం లీగల్ అవేర్ నెస్ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కల్పించారు. వివాదాలు లేకుండా జీవించాలని విద్యార్థులకు సూచనలిచ్చారు. న్యాయసలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్‌ఎం.శ్రీలత,వైస్ ప్రిన్సిపాల్ మురళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా చేస్తే చర్యలు

వరదయ్యపాళెం: మండలంలో గ్రావెల్, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ గౌరిశంకరరావు హెచ్చరించారు. గురువారం ఆయన రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇకపై అక్రమ ర వాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. పరిమితికి మించి అధిక బరువుతో తమిళనాడుకు కంకర తరలిస్తున్న లారీలను సీజ్ చేస్తామన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

శ్రీకాళహస్తి: రాచగున్నేరి గ్రామానికి చెందిన నిరుపేదలు 14 మందికి గురువారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. భాస్కరయ్య, పోలయ్య, కందాటి ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగన్ రావాలి

- 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం
- గోవర్ధనగిరిలో డిజిటల్ బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరణ
- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ బ్రోచర్లు అందించిన నేతలు



పిచ్చాటూరు: గోవర్ధనగిరిలో డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. మండలంలోని గోవర్ధనగిరిలో బుధవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొదట గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గోవర్ధనగిరి సచివాలయ పరిధిలో జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చారని తెలిపారు. మండలంలో సంక్షేమ పథకాలకు రూ.21.50 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.2 కోట్లు మొత్తం రూ.23.50 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. అనంతరం గోవర్ధనగిరి దళితవాడలో గడపగడపకు నిధులు రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి బోరు, పైపులైన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం ఆయన మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు స్వగృహానికి చేరుకున్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు రాత్రి గ్రామ పెద్దలతో కలిసి భోజనం చేసి రాత్రి బస చేయడం, డి2డి అవుట్‌రిచ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యాండ్ లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ కందేరి కళ్యాణ్ చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, అన్నాదురై, ఎంపీటీసీలు రమేష్ రాజు, శోభన్ పాల్గొన్నారు.

బత్తలవల్లంలో 'వై ఏపీ నీడ్స్ జగన్ '

వరదయ్యపాళెం: మండలంలోని బత్తలవల్లంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా నాయకులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో రాత్రి అక్కడే పల్లెనిద్ర చేశారు. జేసీఎస్ కన్వీనర్ చిన్నా, తహసీల్దార్ గౌరిశంకరరావు, మండల కన్వీనర్ నా యుడు దయాకర్ రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ లోకేశ్వరి, ఎంపీటీసీ కస్తూరి, సచివాలయ కన్వీనర్లు గిరిరెడ్డి, శీను రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: మండలంలోని బైటకొడియంబేడు గ్రామంలో గురువారం మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘ అధ్యక్షుడు చిన్నదొరై, సర్పంచ్ మదన్‌మోహన్ రెడ్డి, నాయకులు, ఎంపీడీఓ పీకేఎం బాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ప్రజాహితమే లక్ష్యంగా పాలన

సత్యవేడు/నారాయణవనం: ప్రజాహితమే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. గురువారం సత్యవేడు మండలంలోని ఏఎం పురం పంచాయతీలో, నారాయణవనం మండలంలోని అరణ్యంకండ్రిగ సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును, అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు సుశీల్‌కుమార్‌రెడ్డి, సొరకాయలు, జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జేసీఎస్ చైర్మన్ కోనేటి బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కెవీబి పురం: భావితరాలకు జగనన్న పరిపాలన భరోసా కలిగిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య అన్నారు. గురువారం మండలంలోని కొడల్ల ఆదవరం గ్రామంలో ఎంపీడీఓ రామచంద్ర అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మునెమ్మ, ఇతర నేతలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..


బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆలత్తూరు గ్రామ సచివాలయం వద్ద మండల కన్వీనరు ఆరణి విద్యానాథరెడ్డి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. తహసీల్దారు భార్గవి, ఎంపీడీఓ నరసింహారావు, సర్పంచ్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.




బత్తలవల్లంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు, జెండా ఆవిష్కరిస్తున్న నేతలు




నాగలాపురం: మాట్లాడుతున్న అపరంజిరాజు, నారాయణవనం: అరణ్యకండ్రిగలో..



కేవీబీపురంలో..



బుచ్చినాయుడుకండ్రిగలో..